**ఆధునికానంతర వాదం మనకిచ్చేది కొత్త ప్రాపంచిక దృక్పథం కాదు. అన్ని ప్రాపంచిక దృక్పథాలను లోపలి నుంచి తొలిచి చూపించే విమర్శనాత్మక సాధనాలనిస్తుంది....**

బాలగోపాల్‌తో ఇంటర్వ్యూ

# ఆధునికానంతర వాదం నుంచి నేర్చుకోవలసింది ఆత్మ విమర్శ



తెలుగు సాహిత్యంలో ఇప్పుడు జరుగుతున్న ప్రధాన చర్చలన్నీ పోస్ట్ మోడర్నిజం చుట్టూనే తిరుగుతున్నాయి. పోస్ట్ మోడర్నిజం పాశ్చాత్యమూలాల గురించీ, తాత్విక సిద్ధాంతాల గురించీ పరిచయం వున్న వారూ, లేనివారూ కూడా ఆ మాటను విరివిగా వుపయోగిస్తున్నారు. స్త్రీవాద, దళితవాదాల చర్చలతో ప్రారంభమై కొనసాగుతున్న ఒక క్రమం, దాని చుట్టూ అలుముకున్న వాతావరణం, ప్రతి అంశాన్నీ ఖండించి, ఖండించి విమర్శించే ధోరణి పెరగడం - నేడు నెలకొని వున్న పరిస్థితిని కొత్తగా నిర్వచించవలసిన అవసరం కల్పిస్తున్నాయి. ఈ పరిస్థితి సాహిత్యానికంటే మించినది. రాజకీయ, తాత్విక, సాంస్కృతిక రంగాలన్నిటినీ ఆవరించినది.

మానవ హక్కుల రంగంలో కొత్త ప్రశ్నలను వేసి, కొత్త భావనలు ప్రవేశపెడుతున్న డాక్టర్.కె. బాలగోపాల్ నేటి మార్క్సిస్టుల ఆచరణమీదనే కాదు, మార్క్సిజంలోని కొన్ని మౌలిక అంశాలమీద కూడా నిశితమైన విమర్శలు చేస్తున్నారు. ఆ విమర్శ క్రమంలో భాగంగా ఆయన పోస్ట్ మోడర్నిజం మీదకూడా వ్యాఖ్యలు చేశారు. పోస్ట్ మోడర్నిజం మీద యిప్పుడు జరుగుతున్న చర్చకు బాలగోపాల్ అభిప్రాయాలు విలువయిన దోహదం చేస్తాయి.

డాక్టర్ బాలగోపాల్‌తో <u>మరోదారి</u> ఇంటర్వ్యూ :

## ఆధునికం, అత్యాధునికం, ఆధునికానంతరం వంటి మాటలను ఎలా అర్థం చేసుకోవాలి? ఉత్పత్తి సంబంధాల ఆధారంగా చారిత్రక దశలను నిర్వచించే మార్క్సిజం ఈ మాటలను అంగీకరిస్తుందా?

బాలగోపాల్ : మార్క్సిజం అంగీకరిస్తుందా లేదా అన్న సంగతి పక్కన పెడదాం. అదంత ముఖ్యం కాదు. ఆధునికం, ఆధునికానంతరం అనే మాటలను చారిత్రక దశలుగా లేక స్థితులుగా అర్థం చేసుకోవడం సబబుకాదేమో. ఆ మాటలను రకరకాల అర్థాలలో వాడుతున్నారు. సోషలిస్టు రాజ్యాల పతనం తరువాత ప్రపంచం ఆధునికానంతర (పోస్ట్-మోడరన్) దశలోకి ప్రవేశించిందని అనేవారున్నారు. కానీ నా దృష్టిలో ఆధునికం (మోడరన్), ఆధునికానంతరం (పోస్టు-మోడరన్) అనేవి ప్రాథమికంగా జ్ఞానసిద్ధాంత సంబంధమైన (existemological) మాటలు. ఆధునికవాద జ్ఞాన సిద్ధాంతంపైన ఆధునికానంతరవాదం పెట్టే విమర్శే ఆధునికానంతర వాదంలోని ప్రధాన విషయం అని నేను అనుకుంటాను. దానికి వేరే ఏ అర్థాలు ఇచ్చినా అది దీని నుండి వచ్చినవే, లేక దీనితో ముడిపడినవే. ఆ అర్థంలో ప్రస్తుత చారిత్రకదశను ఆధునికానంతరదశ అనడం సబబుగాదేమో. సోషలిస్టు ప్రయోగాల వైఫల్యం నుండి నేర్చుకున్న కొత్త జ్ఞానసిద్ధాంతం - ఆధునికానంతర వాదంలో ఉందా? అందులో జ్ఞానసిద్ధాంత విమర్శ ఉందిగానీ ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికీ ఆచరణను రూపొందించుకోవడానికీ అవసరమయిన ప్రమాణాలు కల్పించే జ్ఞానసిద్ధాంతమేదీ లేదు. వట్టి విమర్శనాత్మక దృక్పథం - ఎంత సద్విమర్శ అయినా ఒక చారిత్రక దశను లేక యుగాన్ని నిర్వచించడానికి పనికొస్తుందనుకోను. ఆధునికానంతర వాదం మనకిచ్చేది ఒక కొత్త ప్రాపంచిక దృక్పథం కాదు. అన్ని ప్రాపంచిక దృక్పథాలను లోపలి నుంచి తొలచి (subvert చేసి) చూపించే విమర్శనాత్మక సాధనాలనిస్తుంది. అది విలువయినదనే నేను అనుకుంటాను. అయితే ఈ ఆలోచనల subversion ఒక యుగాన్ని నిర్వచించే తాత్విక ధోరణి కాజాలదు. అట్లా అనుకోవడం చాలా నెగటివ్ వైఖరి దురదృష్టవశాత్తు ఇప్పుడు చాలామంది ఆధునికానంతర వాదాన్ని ఒక ప్రాపంచిక దృక్పథంగా లేక ప్రాపంచిక దృక్పథానికి ప్రత్యామ్నాయంగా భావిస్తున్నారు.


మరోక అర్థంలో ప్రస్తుత చారిత్రక దశను ఆధునికానంతర దశ అనడం జరుగుతూ ఉంది. ఆధునికానంతర వాదం మానవ 'ఐడెంటిటీల'ను అస్థిరమైనవిగా చంచలమైనవిగా భావిస్తుంది. ఒక కార్మికుడు తాను కార్మికుడు అని పూర్తిగా అనుకునేలోపలే మగవాడిగానో, ముస్లింగానో, తెలుగువాడిగానో, మున్నూరుకాపు కులస్తుడిగానో కనిపిస్తాడు. పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రస్తుత దశలో సమాజాన్ని చీలిక పేలికలు చేసి ఎక్కడికక్కడ పరిమితమైన ఐడెంటిటీలను సృష్టించిందనీ అసత్యాన్ని ఆధునికానంతరవాదం ప్రతిబింబిస్తుందనీ వాదించే వారున్నారు. అయితే ఈ చంచలత్వంలో ఉండే సాపేక్షకస్థిరత్వాన్ని విభిన్న ఐడెంటీల మధ్యనుండే సంబంధాలను అర్థం చేసుకోవడానికీ చీలికనే కాక కలయికను (ఎంత సాపేక్షమయినప్పటికీ) అర్థం చేసుకోవడానికీ కావలసిన తాత్విక పరికరాలు పోస్టు-మోడర్నిజంలో ఉన్నాయనుకోను. అవి లేకుండా పెట్టుబడిదారీ వ్యవస్థనయినా వేరే ఇతర ఆధిపత్యాలనయినా సమర్థంగా ఎదుర్కోలేము. ఎదుర్కోలేని అశక్తతను ప్రస్తుతచారిత్రక యుగం తక్షణంగా పేర్కొనదలచుకుంటే తప్ప దీనిని ఆధునికానంతర దశ అనడం సబబుకాదు. అంతటి అశక్తతను ప్రస్తుత యుగానికి అంటగట్టనవసరం లేదు.

## పోస్టుమోడర్నిజం విమర్శించే హేతువాదం, సైన్సు, అభివృద్ధి వంటి భావనల మాయలో మార్క్సిజం కూడా పడిపోయిందా?

బాలగోపాల్ : మార్క్సిజం వాటి 'మాయ'లో పడిపోయిందనడం ఆధునికానంతర వాద విమర్శను సరిగ్గా వ్యక్తం చేయదు. మార్క్సిజం కూడా (బూర్జువా ఉదారవాదంలాగా) ఒక 'ఆధునిక' తాత్విక ధోరణే. 'మాయ'లో పడిపోవడం వల్లకాదు. అదే దాని నైజం. 18వ శతాబ్దంలోకి చెందిన యూరోపియన్ 'జ్ఞానోదయం' (ఎన్‌లైటెన్‌మెంట్) నుండి మొదలయిన భావవికాసం ఒక సామాన్య జ్ఞానసిద్ధాంతం మీద ఆధారపడింది. బూర్జువా హేతుత్వ దృష్టికీ మార్క్సిజానికీ ప్రాతిపదిక అయిన జ్ఞానసిద్ధాంత దృక్పథాలు ఈ సామాన్య లక్షణాలను పంచుకున్నాయి. దీని అర్థం బూర్జువా హేతుత్వ దృష్టిని మార్క్స్ అసలే విమర్శించలేదని కాదు. నిజానికి ఆయన చాలాబలంగా విమర్శించాడు. మనకు కనిపించేదే ప్రాపంచిక వాస్తవికత అనీ, మనం దానిని ఉన్నదున్నట్టుగా నిర్దుష్టంగా అర్థం చేసుకుంటామనీ, 'మనం' ఎవరు అనే దానితో నిమిత్తం లేకుండా మనం సార్వత్రిక జ్ఞానం పొందగలమనీ, దాని ప్రాతిపదికన హేతుబద్ధంగా మన ఆచరణను రూపొందించుకోవడం మన ఆలోచనలలో భావించే ఫలితాలనే సాధిస్తామనీ నమ్మే హేతుత్వ దృష్టిని బలంగా విమర్శించిన తత్వవేత్తలిలో మార్క్సునూ ఫ్రాయిడ్‌నూ లెక్కిస్తారు. అయినప్పటికీ వారి దృక్పథానికీ అన్ని 'ఆధునిక' దృక్పథాలకూ సామాన్యమైన జ్ఞాన సిద్ధాంత ప్రాతిపదిక ఒకటుంది.

మానవ వ్యవహారాలలో హేతువు (reason) ఉందనీ, అంటే అందులో కార్యకారణ సంబంధాల రూపంలోని హేతుబద్ధమైన క్రమం ఉన్నదనీ, దాని స్వభావాన్ని వస్తుగతంగా అర్థం చేసుకోవడం మనిషికి (నేరుగా, సులువుగా





కాక పోయినప్పటికీ) సాధ్యమనీ, ఆ హేతువే సామాజిక చరిత్రలో ప్రగతి, పురోగమనం, అభివృద్ధి అనే వాటికొక వస్తుగతమైన నిర్వచనాన్నీ, అర్థాన్నీ ఇస్తుందనీ, దానిని అర్థం చేసుకొని సమగ్రమైన జ్ఞానాన్నీ సార్వజనీనమైన సత్యాన్నీ గ్రహించడం మనిషికి సాధ్యమనీ, తద్వారా ఆ వస్తుగత హేతు క్రమాన్ని తమ ఆచరణ క్రమంగా మనుషులు మలచుకుంటారనీ, ప్రపంచం ఒక తాటిపైన మొత్తంగా పురోగమిస్తుందనీ మార్క్సిజం నమ్ముతుంది, బూర్జువా ఉదారవాదం నమ్ముతుంది, అన్ని రకాల ఆధునికవాద సిద్ధాంతాలూ నమ్ముతాయి. వాటి మధ్య బలమైన తేడాలున్నాయి. శత్రుత్వం కూడ ఉంది. అవి గుర్తించే హేతువులోనూ అవి నిర్వచించే అభివృద్ధిలోనూ అవి సూచించే ప్రగతిదాయకమైన ఆచరణలోనూ తేడాలున్నాయి. శత్రుత్వం కూడ ఉంది. అవి గుర్తించే హేతువులోనూ అవి నిర్వచించే అభివృద్ధిలోనూ సూచించే ప్రగతిదాయకమైన ఆచరణలోనూ తేడాలున్నాయి. విరోధం ఉంది. కానీ అన్నిటివెనుక ఒక సామాన్య జ్ఞాన సిద్ధాంత వైఖరి ఉంది. ప్రాపంచిక వాస్తవికతకు ఉండే వస్తుగతత్వాన్ని (objectivity) గురించి, హేతుత్వం (rationality) గురించి, వీటి విషయంలో మనకుండే జ్ఞానాన్ని గురించి, సార్వజనీన సార్వత్రిక శాస్త్రీయత గురించి, ప్రగతిదాయకమైన మానవ ఆచరణ ప్రాపంచిక హేతువును అనుసరించి ఉన్నట్టయితే అది సాధించగల అవి శాస్త్రీయమైనవి. అంటే ప్రాపంచిక వాస్తవికతలోని హేతుత్వ క్రమం చేత నిర్ణయించబడేవి. ఆ ప్రగతిక్రమాన్ని వ్యతిరేకించడం అభివృద్ధి నిరోధకం, మూర్ఖత్వం. వస్తుగత హేతుక్రమం సూచించే ప్రగతి శాస్త్రీయమైనది కాబట్టి దానిని ఆహ్వానించడమే అంతిమ పరిశీలనలో అందరికీ మంచిది. ఆ అర్థంలో ఆ ప్రగతి సార్వజనీనం, సార్వత్రికం.

వస్తుగతమైన హేతువు (objective లేక rationality), శాస్త్రీయత, శాస్త్రీయ జ్ఞానం, పురోగమనం లేక అభివృద్ధి అనే ఈ భావనలను పోస్ట్-మోడర్నిజం చాలా లోతుగా విమర్శిస్తుంది. ఇది జ్ఞాన సిద్ధాంత విమర్శగా మొదలై రాజకీయ విమర్శగా ముగుస్తుంది. వస్తుగత సత్యంగా చలామణి అయ్యేదానిలో దృష్టికోణం పాత్రను విడదీయలేమనీ సత్యం 'అందరికీ' సత్యం ఎప్పుడూ కాదనీ సత్యం స్వాభావికంగానే సాపేక్షకమనీ పోస్ట్-మోడర్నిజం అంటుంది. సార్వజనీనత ఆపాదించబడే హేతువు జ్ఞానం, అభివృద్ధి అనేవి నిజానికి నిర్దిష్ట స్థలకాలాలకూ పరిస్థితులకూ బందీలయిన రూపకల్పనలేననీ, వాటికి వస్తుగతత్వం, ప్రామాణికత ఆపాదించే 'శాస్త్రీయత' మార్మికత మాత్రమేననీ, అన్ని మార్మికతలలాగ ఈ సైన్స్-హేతువు-అభివృద్ధి అనే మార్మికత కూడ పాక్షిక ప్రయోజనాలనూ సాపేక్ష సత్యాలనూ పరమ సత్యాలుగా, సార్వజనీన

**వస్తుగత సత్యంగా చలామణీ అయ్యేదానిలో దృష్టికోణం పాత్రను విడదీయలేమనీ, సత్యం 'అందరికీ' సత్యం ఎప్పుడూ కాదనీ, సత్యం స్వాభావికంగానే సాపేక్షమనీ పోస్ట్-మోడర్నిజం అంటుంది.**

సార్వజనీన (universality) ప్రగతి గురించి ఒక సామాన్య వైఖరి ఉంది. ఈ వైఖరిలో సార్వజనీనత ఒక ముఖ్య లక్షణం. ఈ ప్రపంచం ఒక అర్థవంతమైన మొత్తం. దానిలోని క్రమబద్ధత ఒక మొత్తం. ఎప్పటికప్పుడు మన (లేక కొందరి) జ్ఞానంలో లోపాలు ఉండవచ్చును గాక. కానీ అది సూత్రప్రాయమైన పరిమితి కాదు. సూత్రప్రాయంగా మానవ జ్ఞానం సమగ్రం, వస్తుగతం, శాస్త్రీయం కాగలదు. ఈ శాస్త్రీయ జ్ఞానం అందరికీ జ్ఞానమే. సత్యం అందరికీ సత్యమే - ఆ విషయాన్ని గుర్తించడంలో వివిధ కారణాలవల్ల లోపాలు ఉండవచ్చును, హెచ్చుతగ్గులుండవచ్చును. (ఈ లోపాల గురించి హెచ్చుతగ్గుల గురించి ఒక్కొక్క ఆధునిక వాద సిద్ధాంతం ఒక్కొక్క రకమైన విశ్లేషణ చేస్తుంది. హేతువాదం పరిశోధనా పద్ధతిపైన దృష్టిపెట్టి వివరించగా, మార్క్సిజం వర్గస్థితినీ ఆచరణనూ ప్రమాణం చేసుకొని విశ్లేషిస్తుంది. భావజాలం, తప్పుడు చైతన్యం, మార్మికత మొదలయిన భావాలు ఇక్కడ ముఖ్యమైనవి.) నిర్దిష్టమైన ఈ శాస్త్రీయ జ్ఞానం ప్రాతిపదికన సాధించే ప్రగతి, అభివృద్ధి, ఎవరి వ్యక్తిగత ఇష్టాయిష్టాలనుండి పుట్టేవి కావు.

హేతుక్రమంగా నిలబెట్టడం ద్వారా అనేక ఇతర వాస్తవాలనూ ప్రయోజనాలనూ తొక్కి పెడుతుందనీ పోస్ట్-మోడర్నిజం విమర్శిస్తుంది.

వెలుతురులో మనకేదయితే కనిపిస్తుందో దానిని మనకు చూపించడమే వెలుగు నిర్వహించే పాత్ర, దాని ప్రయోజనం, అనే హేతుత్వ దృష్టికి భిన్నంగా, ఆ వెలుగు ప్రసరించని చోట ఉన్న చీకట్లను చూపించకపోవడం అనేది కూడా అది మనకు 'చూపించే' విషయమేనని ఆధునికానంతర వాదం అటుంది. భాషణ మనకు చెప్పే విషయాలే అది మనకు అందిచ్చే సందేశం అనే హేతుత్వ దృష్టికి భిన్నంగా, అది చెప్పని విషయాలు మన చెవిన పడకుండ చేయడమే అది ఇచ్చే అసలు సందేశమేమో చూడమంటుంది ఆధునికానంతరవాదం. ప్రాపంచిక వాస్తవికతలోని క్రమబద్ధతను ఆవిష్కరించడం ద్వారా సైన్స్ మనకు జ్ఞానం ఇస్తుందన్న హేతుత్వ దృష్టికి భిన్నంగా, ఆ క్రమబద్ధత మన మెదడును ఆక్రమించడం వల్ల మనకు కనిపించకుండ పోయే క్రమరాహిత్యాన్ని - లేదా ప్రత్యామ్నాయ క్రమాలను - మననుండి దాచిపెట్టడం వల్ల సైన్స్ అదే సమయంలో మన అజ్ఞానాన్ని

కూడా పెంచుతుందని ఆధునికానంతరవాదం అంటుంది.

ఈ రకమైన విమర్శ నిజానికి మార్క్సిజానికి పూర్తిగా కొత్తకాదు. పైన చెప్పినట్టు, ప్రాపంచిక వాస్తవికతకూ మన జ్ఞానానికీ, మన జ్ఞానానికీ ఆచరణకూ, మన ఆచరణకూ ప్రాపంచిక వాస్తవికతకూ మధ్య సరళమైన సంబంధాన్ని - 'శాస్త్రీయ' జ్ఞానం - ఉండగలదా? ఇవి, హేతువు గురించీ శాస్త్రీయత గురించి ప్రాపంచిక క్రమబద్ధత గురించీ ఆధునికానంతరవాదం లేవదీసే జ్ఞాన సిద్ధాంత సంబంధమైన ప్రశ్నలు.

మార్క్సిజం బూర్జువా 'శాస్త్రీయత మీద పెట్టే విమర్శకు కూడా జ్ఞానసిద్ధాంత రూపం ఇచ్చినవారు లేక పోలేదు.

**... ప్రాపంచిక వాస్తవికతకూ మన జ్ఞానానికీ, మన జ్ఞానానికీ ఆచరణకూ, మన ఆచరణకూ ప్రాపంచిక వాస్తవికతకూ మధ్య సరళమైన సంబంధాన్ని ప్రతిపాదించే హేతుత్వదృష్టిని బలంగా విమర్శించిన తత్వవేత్తలలో మార్క్స్, ఫ్రాయిడ్ ముఖ్యులు. అయితే వాళ్ళు ఆధునికవాదులుగానే ఈ విమర్శ చేశారు.**

ప్రతిపాదించే హేతుత్వ దృష్టిని బలంగా విమర్శించిన తత్వవేత్తలలో మార్క్స్, ఫ్రాయిడ్ ముఖ్యులు. అయితే వాళ్ళు ఆధునికవాదులుగానే ఈ విమర్శ చేసారు. పై సంబంధం అన్ని సందర్భాలలోనూ సరళంగా ఉండదు కానీ అది సరళంగా ఉండగల సందర్భం ఒకటి ఉంటుందని వాళ్ళు భావించారు.

బూర్జువా హేతువు, బూర్జువా శాస్త్రీయత, బూర్జువా అభివృద్ధి, శ్రమదోపిడీని కాపాడే భావజాలాలని మార్క్స్ విమర్శించాడు. అవి చెప్పుకునే సార్వజనీనత, ప్రామాణికత వాటిలో లేవని మార్క్సిజం తొలినాటి నుండి విమర్శిస్తూ ఉంది. అభివృద్ధికి శాస్త్రీయ పద్ధతులు అనుసరిస్తున్నానని చెప్పి చంద్రబాబు ప్రభుత్వం ఇళ్ళు కూల్చి రోడ్లు వెడల్పు చేయడానికి పూనుకున్నప్పుడు కొందరి అభివృద్ధిని అందరి అభివృద్ధిగా చూపించే ఈ శాస్త్రీయత ఒక వర్గ భావజాలం అని అందరం విమర్శించగలిగామంటే అది మార్క్సిజం ప్రభావం వల్లనే.

దోపిడీవర్గ జీవిత అనుభవం నుండి సత్యాన్ని సమగ్రంగా కనుక్కోవడం సాధ్యంకాదనీ, అసమగ్రమైన సత్యానికి సమగ్రత ఆపాదించడం భావజాలానికీ అణచివేతకూ దారి తీస్తుందనీ, కార్మిక వర్గ జీవిత అనుభవం నుండే సత్యాన్ని సమగ్రంగా చాటడం సాధ్యమవుతుందనీ అప్పుడే సార్వజనీనమైన, సార్వత్రికమైన సత్యం మనకు లభ్యం అవుతుందనీ - జ్ఞాన సిద్ధాంతానికి వర్గపునాదిని కల్పిస్తూ - వాదించిన మార్క్సిస్టులు ఉన్నారు. (మార్క్స్ ఈ విధంగా వాదించలేదు - దానికి కారణం వివరించడానికిది సందర్భం కాదు).


కానీ ఆధునికానంతరవాదం మొత్తంగా ఆధునికవాద జ్ఞానసిద్ధాంత భూమికనే ప్రశ్నిస్తుంది. ప్రపంచాన్ని నడిపించే హేతువు ఒకటి ఉందనీ, దానిని సమగ్రంగా గ్రహించగల ఆచరణ ఒకటి (పరిశోధనా పద్ధతి కావచ్చు, జీవన స్థితి కావచ్చు) ఉందనీ, అది ఇచ్చే జ్ఞానం సమగ్రమే కాక సార్వజనీనమనీ, ఆ హేతుక్రమం ఆవిష్కరించే ప్రగతి

**... ఆధునికానంతరవాదం మొత్తంగా ఆధునికవాద జ్ఞాన సిద్ధాంత భూమికనే ప్రశ్నిస్తుంది.**

అయితే ఇది వర్గ రాజకీయ విమర్శ. ఆధునికానంతర వాదం దీనిని జ్ఞానసిద్ధాంత విమర్శగా మలచి మార్క్సిజంపైన కూడ ఎక్కుపెట్టింది. అసలు సమగ్రమైన హేతువు- ప్రపంచాన్ని నడిపించే హేతుత్వక్రమం ఒకటి ఉందా? దానిని గ్రహించగల దృక్కోణం ఒకటి ఉండగలదా? అందరి పురోగమనాన్నీ ఇముడ్చుకున్న ప్రగతి క్రమం ఒకటి ఉండగలదా? దృక్కోణానికీ వాస్తవికతకూ మధ్యనున్న అంతరాన్ని చెరిపివేయగల వస్తుగత జ్ఞానం ఒకటి ఉండగలదా? ఇదే ప్రశ్నను ఇంకొకరకంగా అడగాలంటే, అందరికీ సత్యమైన జ్ఞానం

అందరి ప్రగతేనని నమ్మడమే తప్పని అంటుంది. ఆ నమ్మకాన్ని ఆచరణలో పెడితే కొన్ని కోణాలలో (అంటే కొందరికి) కొంత ప్రయోజనం ఒనగూడినప్పటికీ ఇతర కోణాలలో అది అణచివేతకు వివక్షకూ నిర్లక్ష్యానికీ దారితీస్తుందని విమర్శిస్తుంది. ఉత్పత్తి క్రమం ప్రపంచాన్ని నడిపిస్తుందనీ కార్మికవర్గ పోరాట ఆచరణ ఈ ప్రాపంచిక హేతువును సమగ్రంగా అర్థం చేసుకొని సార్వత్రికమైన సత్యాన్ని ఆవిష్కరిస్తుందనీ, ఆ ఆచరణలోనే అందరి ప్రగతీ - మొత్తంగా మానవాళి ప్రగతి - ఇమిడి ఉందనీ నమ్మే మార్క్సిజం మీద ఈ కోణం నుండి





**... నిర్మాణాత్మకంగా ఆధునికానంతరవాదం మనకేమయినా చెప్తుందా అంటే లేదనే చెప్పాలి**

ఆధునికానంతరవాదం విమర్శ పెడుతుంది. ఈ హేతువుల, ఈ శాస్త్రీయత, ఎన్ని విషయాలను నిర్లక్ష్యం చేస్తాయో, ఎన్ని విషయాలు ఇందులో కనిపించకుండా పోతాయో, వివరణాత్మకంగా చూపిస్తుంది. పెట్టుబడిదారీ శ్రమ దోపిడీ మీద కార్మిక వర్గ పోరాటం మీద దృష్టి కేంద్రీకరించడం వల్ల స్త్రీల సమస్యలు, నల్లజాతి ప్రజల సమస్యలు (అమెరికా వంటి దేశాలలో), కుల అణచివేతకు గురయ్యే దళితుల సమస్యలు, ఆదివాసీల సమస్యలు మొదలయినవి ఏ విధంగా కనిపించకుండా పోయాయో చూపిస్తుంది. ఉత్పాదన శక్తి పెరుగుదల మీద దృష్టిపెట్టడం వల్ల ఆ క్రమంలో ప్రకృతిలోనూ పర్యావరణంలోనూ జరిగే విధ్వంసాన్ని నిర్లక్ష్యంచేసిన వైనాన్ని చూపిస్తుంది. చారిత్రాంతాన సంభవించబోయే పెనుమార్పును ప్రామాణికం చేసుకోవడం వల్ల వర్తమానంలో విలువలు, హక్కులు, నీతి మొదలైన విషయాలలో సున్నితత్వం కోల్పోయిన విషయాన్ని ఎత్తి చూపుతుంది. చరిత్ర గమనాన్ని (ఎవరి ఇష్టాయిష్టాలతో నిమిత్తం లేని) వస్తుగత హేతువు శాసిస్తుందన్న నమ్మకంలో వ్యక్తి బాధ్యతకు చోటు లేకుండ పోయినవైనాన్ని చూపిస్తుంది. ఈ విమర్శ కొత్తది కాదు. ఇతర కోణాలనుండి ఇతరులు చేసి ఉన్నారు. అయినప్పటికీ ఇది విలువైన విమర్శే. కానీ నిర్మాణాత్మకంగా ఆధునికానంతరవాదం మనకేమయినా చెప్తుందా అంటే లేదనే చెప్పాలి.

## ఇంకా ఆధునికతే పూర్తిగా ప్రవేశించని మన సమాజానికి పోస్టు మోడర్నిజం ఏ విధంగా అన్వయిస్తుంది?

**బాలగోపాల్ :** మోడర్నిజం, పోస్ట్-మోడర్నిజం ఈ రోజు కేవలం పాశ్చాత్య భావనలు కావు. మనం పాశ్చాత్య దేశాలలో పుట్టిన పెట్టుబడిదారీ విధానాన్నీ సైన్సునూ టెక్నాలజీనీ మన జీవితంలో భాగం చేసుకున్నాము. దానికి సంబంధించిన తాత్విక వైఖరి కూడ మన ఆలోచనలలో భాగం అయింది. అదే తాత్విక ధోరణితో నిండి ఉన్న పాలనా వ్యవస్థనూ ఇతర రాజ్యాంగ వ్యవస్థలనూ విద్యా వ్యవస్థనూ స్వీకరించాము. అవి మన జీవితంలో భాగం అయ్యాయి. ఈ మొత్తాన్ని అదే ఆధునికవాద జ్ఞాన సిద్ధాంత ధోరణి నుండే విమర్శించే మార్క్సిజం ఒక ప్రబలమైన రాజకీయ ఉద్యమంగా మన సమాజంలో ఉంది. అంటే మోడర్నిజం అనేది (ఈనాటి) ఇక్కడి వాస్తవికతలో భాగమే. దానిని విమర్శించే పోస్ట్-మోడర్నిజం పాశ్చాత్య దేశాలకు ఏమేరకు పనికొస్తుందో మనకు కూడా ఆ మేరకు పనికొస్తుంది. ఇదంతా కాదనుకున్నా సమగ్రం, సాపేక్షం, సార్వజనీనం, ప్రత్యేకం అనే తాత్విక భావనలు మనకు కూడ అవసరమే కదా? వాటి మధ్య సంవాదం, సంఘర్షణ మనకు కూడా అవసరమే కదా? మన సామాజిక వాస్తవికతను మనం ఏ విధంగా నిర్వచించుకొని ఆలోచించడం మొదలు పెట్టినా ఈ తాత్విక భావనలు ముందుకొస్తాయి. వాటికి సంబంధించిన సంవాదంలో మనం పాల్గొనక తప్పదు. ఇవి అన్ని జాతులలోనూ అన్ని సంస్కృతులలోనూ తాత్విక చర్చలో నలిగిన భావాలే. అయితే సామాజిక జీవితంలో మార్పుకు ప్రాధాన్యం ఇచ్చే సమకాలీన రాజకీయ సంస్కృతి ఈ ప్రశ్నలను అసలే తప్పించుకోజాలదు.

## పోస్ట్ కలోనియల్, పోస్ట్ మోడర్న్ - ఈ రెండూ సమానార్ధకాలేనా? మన దేశ పరిస్థితులకు పోస్ట్ కలోనియల్ అన్న విశేషణమే సరిపోతుందనేది నిజమా?

**బాలగోపాల్ :** పోతే, పోస్ట్-కొలోనియల్, పోస్ట్-మోడరన్ అనేవి ఒకే కోవకు చెందిన మాటలు కావు. మొదటిది సామాజిక రాజకీయ ఆర్థిక స్థితికి సంబంధించిన మాట. రెండవది తాత్విక (జ్ఞాన సిద్ధాంత సంబంధమైన) మాట. మొదటిది ఒక చారిత్రక దశను సూచిస్తుంది. రెండవది గడచిన మూడు శతాబ్దాలుగా పాశ్చాత్య సమాజాలనూ (వాటి వలసలుగా మారిన ఆసియా ఆఫ్రికా దేశాలనూ) శాసించిన తాత్విక దృక్పథాన్ని విమర్శించే క్రమంలో పుట్టిన మాట. పోస్ట్-కొలోనియల్ అనేది మనబోటి దేశాల స్థితిని (ఒక కోణం నుండి) వివరించడానికి పనికొచ్చే భావన. పోస్ట్-మోడరన్ అనేది దేనినీ వివరించదు. అది అన్ని వివరణలనూ నిశితంగా విమర్శించడానికి పనికొచ్చే (అందుకోసం మాత్రమే పనికొచ్చే) భావన. ఉదాహరణకు పోస్ట్-కలోనియల్ అనే భావననే పోస్ట్-మోడరన్ దృక్పథంతో విమర్శించవచ్చు. మన ప్రస్తుత చారిత్రక దశ వలసానంతర దశ అనేది ఒక శాస్త్రీయ సత్యమేమీ కాదని ఆధునికానంతరవాదం అంటుంది. అంటే ఒకప్పుడు మనం బ్రిటన్‌కు వలసగా ఉన్నామనీ ఆ తరువాత వలసస్థితి నుండి బయటపడ్డామనీ అనడం అవాస్తవమని అర్థం కాదు. ప్రస్తుత చారిత్రక దశకు వలసానంతర దశ అనేదే 'శాస్త్రీయ' వివరణ అని అనలేమనేదే అర్థం. అది మన దేశ చరిత్ర తనగురించి తాను ప్రకటించుకునే వస్తుగత వివరణ కాదు. అదొక సిద్ధాంత రూపకల్పన (thearetical construct). ఈ సిద్ధాంత రూపకల్పన

మన చరిత్రను 1947కు పూర్వం, 1947 తరువాత అని వర్గీకరిస్తుంది. ఆ ప్రాతిపదిక మీద చరిత్రను వివరిస్తుంది. దీనినొక శాస్త్రీయమైన - అంటే చరిత్ర వస్తుగత సరళీకతను తానే ప్రకటించుకునే - వర్గీకరణ అనుకునే దృక్పథం ఈ వర్గీకరణ నుండి మనం నేర్చుకునే విషయాలమీద దృష్టిపెడుతుంది. అట్లా కాకుండా దీనినొక సిద్ధాంత రూపకల్పనగా భావించే దృక్పథం ఈ వర్గీకరణవల్ల కనుమరుగయ్యే విషయాలపైన కూడా దృష్టి పెట్టగలుగుతుంది. చరిత్రలో శాస్త్రీయమైన వర్గీకరణ - దాని వస్తుగత గమనం తానే ప్రకటించుకునే వర్గీకరణ - ఒకటి ఉందని చెప్పి దానికోసం అన్వేషించే ఆధునికవాద వైఖరికి భిన్నంగా, ప్రతీ వర్గీకరణ ఒక రూపకల్పన (అంటే కేవలం కల్పితం అని అర్థం కాదు) అని అర్థం చేసుకునే ఆధునికానంతరవాద వైఖరి ప్రతీ వర్గీకరణలోనూ (వలస-వలసానంతరం, మధ్య యుగాలు - ఆధునిక యుగం, భూస్వామ్యం - పెట్టుబడి స్వామ్యం) అది చెప్పే విషయాలనే కాక అది చెప్పలేని విషయాలను కూడ చూపిస్తుంది. మన వర్తమాన చరిత్రను వలస-వలసానంతరం అని విభజించే పోస్ట్-కొలోనియల్ అనే భావన తాను ఎంచుకున్న వర్గీకరణ వల్ల చూడలేకుండా పోయే విషయాలను పోస్ట్-మోడరన్ దృక్పథం విమర్శనాత్మకంగా ఎత్తి చూపగలుగుతుంది.

ఈ విమర్శే దాని బలం. పోస్ట్-మోడర్నిస్టుల పరిభాషలో (వాళ్ళకొక పెద్ద పరిభాష ఉంది) silonce (నిశ్శబ్దం) అన్నమాటకు చాలా ప్రాముఖ్యం ఉంది. ఇది ఒక్కొక్క సిద్ధాంత రూపకల్పన చెప్పలేని విషయాలను వెలికితీస్తుంది. ఇది విలువయిన భావనే. కాని అక్కడే ఆధునికానంతర వాదం పరిమితులు మొదలవుతాయి. వస్తుగత శాస్త్రీయత స్థానంలో సిద్ధాంత రూపకల్పన అనే భావనకు ప్రవేశపెట్టడం ఒక రకంగా మన జ్ఞానాన్ని పెంచుతుంది. అయితే మనం చేసే రూపకల్పనకూ వాస్తవికతకూ మధ్యనున్న సంబంధం ఏమిటి? అన్న ప్రశ్నకు జవాబు చెప్పకోకుండా ఇక ముందుకు పోలేము. దీనికి స్పష్టమైన జవాబు ఆధునికానంతరవాదంలో లేదు. ఆ జవాబు చెప్పాలంటే జ్ఞాన సిద్ధాంత విమర్శ సరిపోదు, జ్ఞానసిద్ధాంతం కావాలి.


**ఇప్పుడు కనిపిస్తున్న, పుట్టుకొస్తున్న అస్తిత్వ ఉద్యమాలను ఎలా అర్థం చేసుకోవాలి? వాటి సాహిత్య సాంస్కృతిక ప్రతిఫలనాలను పోస్ట్ మోడర్నిజంగా కొందరు చెబుతున్నారు, మరి ఆ ఉద్యమాల రాజకీయం ఏ 'ఇజం' కిందికి వస్తుంది?**

బాలగోపాల్ : అసలు ఆధునికానంతరవాద చర్చ ఉండగలదుగానీ ఆధునికానంతరవాద 'ఉద్యమాలు' (చర్చా ఉద్యమాలు తప్ప) ఉండగలవా? ఉండలేవనుకుంటాను. సాంఘిక రాజకీయ ఉద్యమాలకొక జ్ఞానసిద్ధాంతం అవసరం. సత్యాసత్యాలను వివేచించే ప్రమాణం - ఎంత సత్యం, ఎందుకు సత్యం అనే ప్రశ్నలకు జవాబు చెప్పే తాత్విక భూమిక - కావాలి. కాబట్టి పోస్ట్-మోడర్నిజం సాంఘిక రాజకీయ ఉద్యమాలు ఉండజాలవు. పోస్ట్-మోడరన్ విమర్శను గుర్తించి దాని వెలుగులో ఆధునికతా జ్ఞాన సిద్ధాంతాన్ని సవరించుకున్న ఉద్యమాలు ఉండగలవు.

అయితే పోస్ట్-మోడర్నిస్టులు కొన్ని ఉద్యమాల పట్ల తాత్వికంగా ఆకర్షితులవుతున్నారు. సత్యానికి సార్వజనీన ప్రమాణాలను ప్రతిపాదించడానికి పూనుకోకుండా, అందరినీ అన్నిటినీ విముక్తి చేసే వ్యూహాల అన్వేషణ జోలికి పోకుండా, ఆ సార్వజనీన ప్రమాణాలనూ విముక్తిపంథానూ వివరించే హేతువు నొకదానిని చరిత్రలో ఆవిష్కరించే సాహసం చేయకుండా, ఒక నిర్దిష్ట జీవిత అనుభవాన్ని నిర్దిష్టంగా విశ్లేషించి దాని నుండి పుట్టిన ఆకాంక్షలను తీర్చగల పరిష్కారాలకు వ్యూహంవేసుకొని నడిచే ఉద్యమాల పట్ల పోస్ట్-మోడర్నిస్టులు ఆకర్షితులవుతున్నారు. (ఈ ఉద్యమాలను 'అస్తిత్వ ఉద్యమాలు' అని పిలవడంలో ఔచిత్యమేమీ లేదు. ఆ వివరణలోకి నేనిప్పుడు పోను.) అన్ని ఆదర్శాలనూ సాధించి పెట్టే ఒక మౌలిక భౌతిక క్రమం - అన్నిటినీ నడిపించే ఒక పునాదిప్రాయమైన హేతువు, సార్వజనీన సత్యాన్ని దర్శించగల ఒక ప్రత్యేకమైన దృక్కోణం - లేవనే తమ తాత్విక వాదనకు నిదర్శనంగా వారు ఈ ఉద్యమాలను భావిస్తారు.

**కాబట్టి పోస్ట్ మోడర్నిజం సాంఘిక రాజకీయ ఉద్యమాలు ఉండజాలవు. పోస్ట్-మోడరన్ విమర్శను గుర్తించి దాని వెలుగులో ఆధునికతా జ్ఞాన సిద్ధాంతాన్ని సవరించుకున్న ఉద్యమాలు ఉండగలవు.**





అంతవరకూ సబబుగానే ఉంది గానీ ఈ ఉద్యమాలూ వాటి సిద్ధాంతాలూ (సిద్ధాంతాలు లేకుండా ఏ ఉద్యమం నడవదు) పోస్ట్-మోడర్నన్ జ్ఞానసిద్ధాంత విమర్శతో సంతృప్తి చెందలేవు. (ఆ ఉద్యమకారులకు ఆ విమర్శతో పరిచయం కూడ ఉండక పోవచ్చుననేది వేరే సంగతి). వాటికి తమదైన జ్ఞాన సిద్ధాంతం కావాలి. అది వ్యక్తంగా ఉన్నా అవ్యక్తంగా ఉన్నా, ప్రాపంచిక వాస్తవికతను వస్తుగత సత్యంగానూ మనకుండే జ్ఞానాన్ని దానిని (ఎంతో కొంత నిర్దుష్టంగా) ప్రతిఫలించే చైతన్యంగానూ గుర్తించి హేతుబద్ధమైన అన్వేషణ ద్వారా తమ కోరికలకు వస్తుగతమైన పరిష్కారం వెతుక్కునే - అంటే ఆధునికవాద నమూనాలో ఉండే - జ్ఞాన సిద్ధాంతమే అనవచ్చును గానీ ఇప్పుడు ముందుకొస్తున్న కొత్త ఉద్యమ సాహిత్యం ఆ చట్రంలో ఉదా? ఉంటేనే ఆ పేరు సబబుగా ఉంటుంది. దళిత ఉద్యమ సాహిత్యమయితే ఆ చట్రంలో లేదని కచ్చితంగా చెప్పవచ్చు. మనవాళ్ళు ఎక్కువగా 'మార్క్సిస్టేతర' అనే అర్థంలో 'పోస్ట్-మోడరన్' అనే మాటను వాడుతున్నట్టున్నది. మార్క్సిజం తప్ప వేరే సత్యం లేదని ప్రగతి కాముకులందరూ నమ్మిన చోట అకస్మాత్తుగా కొత్త (ప్రగతిశీలం గల) సత్యాలు గుర్తింపు పొందేసరికి వాటకొక పేరు పెట్ట వలసిన అవసరం వచ్చినట్టుంది. కాని నిజానికి ఇప్పుడొస్తున్న కమ్యూనిస్టేతర ఉద్యమాలన్ని తాత్విక దృక్పథం ఒకటి కాదు. స్త్రీవాదులకు మాత్రమే పోస్ట్-మోడర్నిజంతో తాత్విక

**... పోస్ట్-మోడరన్ విమర్శతో వారికి (వారికే కాదు, అందరికీ) పరిచయం ఉంటే మంచిదనేది సత్యం. అప్పుడు జ్ఞాన సంబంధమైన అహంకారం నుండి దాని ఫలితమైన అనైతికత నుండి అమానుషత్వం నుండి దూరం ఉంటాము.**

అయి ఉంటుంది. అంతకు మించి సార్వత్రిక హేతువు జోలికీ అంతిమ పరిష్కారాల జోలికీ వారు పోకపోవడానికి వేరే సాంఘిక రాజకీయ కారణాలుంటాయి. జ్ఞాన సిద్ధాంత సంశయం దానికి కారణం కానక్కరలేదు.

అయితే పోస్ట్-మోడరన్ విమర్శతో వారికి (వారికే కాదు, అందరికీ) పరిచయం ఉంటే మంచిదనేది సత్యం. అప్పుడు జ్ఞానసంబంధమైన అహంకారం నుండి, దాని ఫలితమైన అనైతికతనుండి, అమానుషత్వం నుండి దూరం ఉంటాము.

కాబట్టి మీరు చెప్పే కొత్త (అంటే ప్రధానంగా కమ్యూనిస్టేతర) ఉద్యమాలు 'ఆధునికానంతరవాద ఉద్యమాలు' కావు. ఆమాటకే అర్థం లేదు. ఒక్క మార్క్సిస్టు పరిశీలకుడు అన్నట్టు, 'ఆ ఉద్యమాలకు ఆధునికానంతరవాదం అక్కరలేదు. ఆధునికానంతర వాదానికి ఆ ఉద్యమాలు కావాలి!' అయితే 'అక్కరలేదు' అనేది పాక్షిక సత్యం మాత్రమే. ఆధునికానంతరవాదం అందిచ్చే నిరంతర జ్ఞానసిద్ధాంత ఆత్మ విమర్శనా దృక్పథం అందరికీ, అన్ని ఉద్యమాలకూ చాలా అవసరం. ముఖ్యంగా ఈ రోజు తెలుగునాట పరమ సత్యాలనూ అంతిమ పరిష్కారాలనూ జేబులో పెట్టుకు తిరుగుతున్న ఉద్యమ మేధావులు ఆ దృక్పథాన్ని కొంచెం ఒంటబట్టించుకుంటే వారికే కాదు అందరికీ మంచిది.

ఈ కొత్త ఉద్యమాల సాహిత్య సాంస్కృతిక ప్రతిఫలనాలను 'పోస్ట్-మోడర్నిజం' అనడమైనా సరయినదేనా? ఆ ఉద్యమాలు కొన్ని కొత్త ఆలోచనలనూ కొత్త విలువలనూ కొత్త వ్యాఖ్యాలనూ ఉనికిలోకి తీసుకొచ్చాయి. వాటిని పోస్ట్-మోడరన్ తాత్విక చట్రంలో వ్యక్తం చేసే సాహిత్య సాంస్కృతిక ప్రయోగాలను 'పోస్ట్-మోడరన్' సంబంధం ఉంది. స్త్రీవాదంపైన పోస్ట్-మోడర్నిజం ప్రభావం చాలా వుంది. కానీ స్త్రీవాదులందరూ పోస్ట్-మోడర్నిస్టులు కాదు. మిగిలిన (దళిత, ఆదివాసీ, ప్రాంతీయ వగైరా) ఉద్యమకారులెవ్వరూ ఆధునికానంతర వాదులు కారు. జ్ఞానసిద్ధాంతం వరకు వాళ్ళు ఎక్కువగా మోడర్నిస్టులే, ఆధునిక వాదులే. అయితే వాళ్ళు తమ అనుభవం నుండి కమ్యూనిస్టుల మీద పెడుతున్న విమర్శకు ఆధునికానంతర వాదులు మార్క్సిజంపైన పెడుతున్న తాత్విక విమర్శతో (ఇది కాకతాళీయం కాదు) కొంత సారూప్యత ఉంది. అంత మాత్రంచేత ఆ ఉద్యమాలనూ ఆ ఉద్యమాల నుండి పుట్టిన సాహిత్యాన్నీ 'ఆధునికానంతర వాదం' అనడం సబబుకాదు.

ఉంటే ఒప్పుకోవడానికి నాకు అభ్యంతరమేమీ లేదు. కానీ ఆ ప్రభావం కొంచెమేనని చెప్పుకోవాలి. ఆధునికానంతరవాదంలోని కొన్ని విషయాలు పాశ్చాత్యతాత్విక చరిత్రలో ఇదివరకే ఉన్నవే. జ్ఞాన సిద్ధాంతంలో సంశయవాదం పాతదే. కొన్ని శతాబ్దాలుగా ఉన్నదే. దోపిడీ సమాజం తనగురించి తాను అనుకునేది దాని అసలు స్వభావం కాదనీ, అసలు స్వభావాన్ని కప్పిపెట్టే మార్మికత అనీ మార్క్స్ అన్నాడు. అలాగే మనిషి తన గురించి తాను చెప్పుకునేది అసలు విషయం కాదనీ, అది అసలు విషయాన్ని కప్పిపెట్టే (repress చేసే) సాధనమనీ ఫ్రాయిడ్ అన్నాడు. ఏ హేతువూ మనిషి ఉనికిని పూర్తిగా నిర్ణయించజాలదనీ ఏ హేతువుకూ అందని స్వయం ప్రతిపత్తి మనిషికి ఉందనీ అస్తిత్వ వాదులన్నారు.

(వచ్చే సంచికలో)